జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## ఖమ్మం
మంగళవారం | 14 | జులై | 2026 ◆ పేజీలు : 6



## మంత్రి గడ్డం వివేక్ ను కలిసిన ఎమ్మెల్యే రాగమయి



2 లో...



# ప్రజా అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- వైరా ఎమ్మెల్యే మాలోతు రామదాసు నాయక్

**కారేపల్లి,జూలై 13, ప్రజా జ్యోతి:** ప్రజా అభివృద్ధి,సంక్షేమమే ఎజెండాగా పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు ఆదరించాలని వైరా ఎమ్మెల్యే మాలోత్ రామదాస్ నాయక్ అన్నారు. సోమవారం సింగరేణి మండలంలోని మొట్లగూడెం గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ సర్పంచ్ పొడుగు పెంటయ్యతో కలిసి ప్రారంభించారు. ఎమ్మెల్యే మోట్ల గూడెం గ్రామంలోకి రాగానే మహిళలు పూలతో ఘన స్వాగతం పలికారు.ఎస్టి ఎస్డిఎఫ్ నిధుల ద్వారా రూ.20లక్షల వ్యయంతో భవనం నిర్మించినట్లు ఆయన తెలిపారు. ముందుగా మండల పరిధిలోని టీ కిలో గూడెం గ్రామపంచాయతీలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇల్లును సర్పంచ్ గుమ్మడి సందీప్ తో కలిసి ప్రారంభించారు. అదే గ్రామంలో ఈవో బిల్డింగు నిర్మాణానికి శంకుస్థాపన నిర్వహించారు. అనంతరం మోట్లగూడెంలో గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించి ఎమ్మెల్యే మాట్లాడుతూ స్థలదాత నాలీ హనుమందుకు వారి కుటుంబ సభ్యులకు శాలువాలతో సన్మానించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ పంచాయతీ నూతన భవనం ప్రారంభోత్సవం తో పాటు పంచాయతీ భవనం చుట్టూ,పక్కనేగల హెల్త్ సబ్ సెంటర్కు ప్రహరీని సైతం ఈజీఎస్ నిధులు మంజూరు చేయించి నిర్మాణ పనులను పూర్తిచేయాలని ఎంపీఓకి సూచించారు .పోడు భూములకు ఫారెస్ట్ అధికారులు

మిగతా 2 లో...

## దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి



- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
- ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ జిల్లా అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ పారస్ కుమార్ లతో కలిసి ప్రజల అర్జీలను స్వీకరించారు.కూసుమంచి మండలం పాలేరు గ్రామానికి చెందిన ప్రజలు గ్రామ జనాభా అధికంగా ఉన్నందున తమ గ్రామానికి రెండవ రేషన్ దుకాణం మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా,జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.చింతకాని మండలం వందనం గ్రామానికి చెందిన అమర్లపూడి వసంత రాణి తాను ఇంటర్ చేశానని, ఖాళీగా ఉన్న ప్రీ ప్రైమరీ ఆయా పోస్ట్ కొరకు దరఖాస్తు చేసుకోగా మెరిట్ లిస్ట్ లో పేరు ఉన్నా కూడా పోస్ట్ రాలేదని,ఆయా పోస్ట్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా విద్యాశాఖ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు

మిగతా 2 లో...

## సైబర్ నేరాలను నియంత్రణ చేయాలి

### పోలీస్ కమిషనర్ సునీల్ దత్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** సైబర్ నేరాలను అరికట్టడానికి,డిజిటల్ భద్రతను పటిష్టం చేయడానికి టెక్నాలజీ అత్యంత అవసరమని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు.సైబర్ నేరాల నియంత్రణ,దర్యాప్తులో అత్యాధునిక సాంకేతికత, డిజిటల్ ఫోరెన్సిక్స్, జాతీయ సైబర్ నేరాల నివేదన పోర్టల్,"మనీ రిస్టోరేషన్ పోర్టల్" "గ్రీవెన్స్ రిడ్రెస్సల్ మెకానిజం పోర్టల్" సమన్వయ పోర్టల్, చట్టపరమైన అంశాలపై పోలీస్ స్టేషన్ స్టేషన్ హౌస్ ఆఫీసర్లకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం పోలీస్ శిక్షణ కేంద్రంలో నిర్వహించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ సైబర్ ప్రమాదాలను ఎదుర్కోవడానికి బలమైన విధానపరమైన సమన్వయం అవసరమని అన్నారు. సైబర్ నేరగాళ్లు సాంకేతికతను వాడుకుని నేరాలకుపాల్పడుతున్నారని, అదే సాంకేతికతతో వారి ఆట కట్టించాల్సిన అవసరం

మిగతా 2 లో...

## ప్రజావాణిలో ప్రజా సమస్యలపై దృష్టి

- వినతుల పరిష్కారానికి అధికారులకు ఆదేశాలు




**కల్లూరు, జూలై 13 : ప్రజాజ్యోతి** ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారానికి వేగంగా చర్యలు చేపట్టే ఉద్దేశంతో కల్లూరు కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులను స్వీకరించారు. అందిన ప్రతి వినతిని క్షుణ్ణంగా పరిశీలించిన సబ్ కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులు నిర్ణీత గడువులోగా సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజలకు ప్రారదర్శకమైన, జవాబుదారితనంతో కూడిన పాలన అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, ప్రజా సమస్యల పరిష్కారానికి జిల్లా యంత్రాంగం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొని ప్రజల నుంచి వినతులను స్వీకరించి వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు ప్రారంభించారు.

## సీఎం సహాయ నిధి పేదలకు ఒక వరం

- జిల్లా కాంగ్రెస్ కమిటీ ఎగ్జిక్యూటివ్ నెంబర్ గత్తం బాలరాజు



**బోనకల్, జూలై 13(ప్రజా జ్యోతి )**సీఎం సహాయనిధి పేదలకు ఓ వరమని జిల్లా కాంగ్రెస్ కమిటీ ఎగ్జిక్యూటివ్ నెంబర్ గతం బాలరాజు అన్నారు. సోమవారం మండల పరిధిలోగల చిన్న బీరవెల్లి గ్రామపంచాయతీ నందు కొప్పుల నాగరత్నం భర్త కొప్పుల పెదకాంతయ్య( మాజీ సర్పంచ్ ) వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 29,500 మంజూరు అయినది వారి అనారోగ్య కారణంగా ముఖ్యమంత్రి సహాయ నిధి కొరకు గ్రామ కాంగ్రెస్ కమిటీ ద్వారా దరఖాస్తు చేసుకొనగా అట్టి పైకం మంజూరైనది అట్టి మంజూరైన చెక్కును గ్రామ కాంగ్రెస్ కమిటీ ఆమెకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు గత్తం బాలరాజు, కార్యదర్శి బూసి శివాజీ, సహాయ కార్యదర్శిలు బుద్ధ భూపాల్, ఖమ్మం పాటి యోహాన్, గౌరవ అధ్యక్షుడుచంద్ర వెంకట్రావు, గ్రామ కోశాధికారి మర్సకట్ల సంజీవరావు, వార్డ్ మెంబర్స్ బాణాల రామారావు, గతం పు న్నారావు, సభ్యులు సోమ శాంతయ్య, జడ లక్ష్మయ్య, సోమ కాశం పాల్గొన్నారు.

## దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి



(మొదటి పేజీ తరువాయి... )

తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. తల్లాడ మండలం గొల్లగూడెంకు చెందిన జి. సురేష్ తన కుమారుడు గుండ్ల సాత్విక్ కు వైరా బీసీ మహాత్మ జ్యోతి బాపూలే స్కూల్ నందు సీటు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా,ఆర్సిఓ బీసీ సంక్షేమ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం రూరల్ మండలం గొల్లగూడెం గ్రామానికి చెందిన డి.ఉపేంద్ర తనకు బ్లాక్ ఫంగస్ వచ్చి కంటిచూపు పోయిందని తనకు దివ్యాంగుల పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా,డీపీఎం,సదరంకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్ లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలను నియంత్రణ చేయాలి

(మొదటి పేజీ తరువాయి... )

ఉందని తెలిపారు.సైబర్ భద్రతను ఎప్పటికప్పుడు మెరుగుపర్చుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. జిల్లావ్యాప్తంగా సైబర్ క్రైం కేసుల దర్యాప్తు, స్పందన, ఎన్ ఫోర్స్ మెంట్ సామర్థ్యాలను బలోపేతం చేయడానికి అధునాతన సాంకేతికతలు అవసరమని అన్నారు. సైబర్ నేరగాళ్ల బారిన పడుతున్న వారిలో ఎక్కువ మంది విద్యాధికులే ఉంటున్నారన్నారు.కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ రామానుజం,సైబర్ క్రైమ్ ఏసీపీ ఫణిందర్ పాల్గొన్నారు.

## మంత్రి గడ్డం వివేక్ ను కలిసిన ఎమ్మెల్యే రాగమయి

- విదేశీ విద్యకు మరింత ప్రోత్సాహం అందించండి

**సత్తుపల్లి జూలై13(ప్రజా జ్యోతి )**తెలంగాణ రాష్ట్ర కార్మిక ఉపాధి కల్పనా శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామిని సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ సోమవారం కొత్తగూడెంలో మర్యాదపూర్వకంగా కలిసినారు. ఈ సందర్భంగా మంత్రికి ఎమ్మెల్యే విదేశీ విద్యకు మరింత ప్రోత్సాహం అందించాలని, జర్మన్ లాంగ్వేజ్, నర్సింగ్, ఉపాధి కల్పనలో మెరుగైన అవకాశాలు కల్పించాలని మంత్రికి విన్నవించారు. ఆమె వెంట సీనియర్ కాంగ్రెస్ నాయకులు కమల్ పాషా, పట్టణ అధ్యక్షులు గాదె చెన్నారావు లు ఉన్నారు. శాలువా బొకేలతో మంత్రిని ఘనంగా సత్కరించారు.

# ప్రజా అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

(మొదటి పేజీ తరువాయి... )

ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం అన్ని రకాలగా వ్యవసాయదారులకు భరోసానిచ్చిందని అన్నారు. గ్రామం అన్ని రకాలుగా అభివృద్ధి చెంది, అందరూ కలిసి మెలసి ఉంటూ గ్రామ అభివృద్ధికి సహకరించాలని అన్నారు. అనంతరం మండల పరిధిలోని లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులకం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో వి .వెంకటేశ్వర్లు,ఎంపీ ఓ మల్లెల రవీంద్ర ప్రసాద్,పంచాయతీ సర్పంచ్ పొడుగు పెంటయ్య,కార్యదర్శి మహేష్,మం



డల అధ్యక్షుడు తోటకూరి రాంబాబు, జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రామ్మూర్తి నాయక్,విద్యుత్ శాఖ ఏఈ సి ఎచ్. వెంకన్న,ఐటీడీఏ ఏఈ మహేందర్,నాయకులు బండి సత్యనారాయణ,విష్ణువర్ధన్ రెడ్డి,పెద్ద బోయిన ఉమాశంకర్,అడప పుల్లారావు,సర్పంచుల సంఘం అధ్యక్షులు రంజిత్ కుమార్,కారేపల్లి సర్పంచ్ మేదరి ప్రతాప్ (టోనీ),ఈసాల అలివేలు మంగా నాగేశ్వరరావు,కడియాల సుధాకర్, వైరా వార్డు కౌన్సిలర్ చింత నిప్పు సులోచన చలపతి,ఎండి అనీఫ్,గడపర్తి రమాదేవి,మేదరి రాజా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఏ.ఎం.సి ఆనంద్ జన్మదిన వేడుకలు

- ఐఎన్‌టీయూసీ వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు, బృందం



**సత్తుపల్లి జూలై13(ప్రజాజ్యోతి )** సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు జన్మదిన వేడుకలను ఐఎన్‌టీయూసీ సత్తుపల్లి ఏరియా వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు ఆధ్వర్యంలో ఆయన బృందం సోమవారం ఘనంగా నిర్వహించినారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, శాలువాతో ఘనంగా సన్మానించి, పుష్పగుచ్ఛాలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ దోమ ఆనంద్ బాబు ప్రజా సేవలో మరింత ఉన్నత స్థానాలకు చేరుకోవాలని, ఆయురారోగ్యాలతో నిండి, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో ఉన్నత పదవులు పొంది ప్రజలకు మరింత సేవలు చేయాలని, భగవంతుడు మంచి ఆరోగ్యాన్ని అష్టైశ్వర్యాన్ని ఇవ్వాలని మనస్ఫూర్తిగా కోరినారు.ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సెక్రెటరీ మురళీకృష్ణ,బ్రాంచ్ చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ షట్రాక్ బాబు,ఇక్బాల్,వెంకటేశ్వర్లు తన్నీరు శ్రీనివాస్, శ్రీపాటి శ్రీనివాస్ ,ఐఎన్‌టీయూసీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పలువురు ప్రముఖులు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## నిరుపేదల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం ఎమ్మెల్యే రాగమయి

- గృహప్రవేశ వేడుకల్లో ఎమ్మెల్యే

**సత్తుపల్లి జూలై13(ప్రజాజ్యోతి )** నిరుపేదల అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అవుతుందని,సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. మున్సిపల్ పరిధిలోని రాజీవ్ కాలనీ 7వ వార్డు లో గల వారికి శ్రీరాముల లక్ష్మి ,కృష్ణ దంపతులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఇందిరమ్మ ఇంటిని మంజూరు చేసింది. వాళ్లు ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేసుకొని, సోమవారం గృహప్రవేశం కోసం అన్ని ఏర్పాట్లు చేసుకున్నారు. గృహప్రవేశం చేసేందుకు ఎమ్మెల్యేకు ఆహ్వానం పంపించగా,ఆమె ఇందిరమ్మ ఇంటిని గృహప్రవేశం చేసినారు. దంపతులకు సీఎం రేవంత్ రెడ్డి ఫ్రైమ్ అందజేసి, త్వరగా నిర్మాణం పూర్తి చేసుకున్నందుకు, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలు నుంచి ఇందిరమ్మ ఇంటి కోసం ఎదురుచూపులు చూసి, ఈరోజు గృహప్రవేశం చేస్తుంటే వారె నోముల్లో ఆనందం వెలకట్టలేనిదని అన్నారు. నిరుపేదల లో ఆనందం చూడటమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని,అభివృద్ధి కి చిరునామా అని అన్నారు.అనంతరం ఎమ్మెల్యేను బొకే,శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్పర్సన్ రెహనా కమల్, వార్డ్ కౌన్సిలర్ నసీమా షరీఫ్, హకీం,శరత్ జొన్నలగడ్డ శ్రీనివాసరావు, నాయకులు నాయకులు చల్లగుండ్ల నరసింహారావు, రాజీవ్ కాలనీ ఇందిరమ్మ కమిటీ సభ్యులు, రామారావు, కాంగ్రెస్ నాయకులు,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉద్యోగ అవకాశాలకు నిలయం మిస్ట్ కళాశాల

- మూడో సంవత్సరంలోనే ఉద్యోగ అవకాశాలు



**సత్తుపల్లి జూలై13(ప్రజా జ్యోతి )** మదర్ థెరిసా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ (మిస్ట్) కళాశాలలో సివిల్ ఇంజినీరింగ్ మూడో సంవత్సరం చదువుతున్న విద్యార్థులు,నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ లో నెల రోజులపాటు నిర్వహించిన,ఇంటర్న్‌షిప్ శిక్షణను విజయవంతంగా పూర్తి చేశారు. ఈ శిక్షణ అనంతరం విద్యార్థులు మూడో సంవత్సరంలోనే ఉద్యోగ అవకాశాలు పొందడం విశేషంగా నిలిచింది.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చలసాని హరికృష్ణ మాట్లాడుతూ,విద్యార్థులు మూడో సంవత్సరంలోనే ఉద్యోగ అవకాశాలు పొందడం కళాశాలకు గర్వకారణమని, ఇది కళాశాల అందిస్తున్న నాణ్యమైన విద్య, పరిశ్రమలకు అనుగుణమైన శిక్షణకు నిదర్శనమని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా. ఉదయ్ కిరణ్ భార్గవ్, సివిల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి కొప్పుల రామకృష్ణ రెడ్డి,అధ్యాపక బృందం విద్యార్థులను అభినందించారు. సివిల్ ఇంజినీరింగ్ రంగంలో నైపుణ్యాలను పెంపొందించుకుంటే మూడో సంవత్సరం నుంచే మెరుగైన ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని, విద్యార్థులు,ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## జైలుద్దీన్ కుటుంబానికి అండగా మధుబాబు



**సత్తుపల్లి జూలై13(ప్రజా జ్యోతి )** మండల పరిధిలోని గంగారం గ్రామానికి చెందిన సయ్యద్ జైలుద్దీన్ వెల్డింగ్ వర్క్ చేస్తూ,అనారోగ్యం తో కొద్దిరోజుల క్రితం మృతి చెందినారు. విషయం తెలుసుకున్న గంగారం గ్రామ విధేయుడు,అభివృద్ధి కి ఆరాధ్యుడు దాసరి మధు మోహన్ రెడ్డి (మధుబాబు)ఆ కుటుంబ సభ్యులకు చేయూతగా ఉండేందుకు సోమవారం 50 కేజీల బియ్యాన్ని వితరణగా అందించారు. ఈ సందర్భంగా మధుబాబు మాట్లాడుతూ కొంతమేరకు కుటుంబానికి సహాయ పడేందుకు నా సహాయ సహకారాలు అందించానని అన్నారు. ఈ కార్యక్రమంలో మధు బాబు యూత్ సభ్యులు ఉన్నారు.

## ఎన్యూమరేషన్ ఫాం త్వరగా బిఎల్ఓ లకు అందజేయాలి

- బోనకల్ తహసిల్దార్ చల్లూరి సుధాకర్



**బోనకల్, జులై 13(ప్రజా జ్యోతి ):** తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ ఆదేశాలను సారం ఓటర్ జాబితా 2026 ప్రకారం ఓటు కలిగి ఉన్న ప్రతి వయోజనుడికి రెండేసి ఇనుమురేషన్ ఫామ్స్ లను సంబంధిత బిఎల్వోలు అందజేసిన విష యం విధితమే విధితమే. వాటిలో ఒకదాని పైన సంబంధిత ఓటర్ కలర్ ఫోటో చరవాణి నెంబర్ సంతకంతో సంబంధిత బి ఎల్ వో లకు అందజేయాలని బోనకల్ తహసిల్దార్ చల్లూరి సుధాకర్ ఆదేశించారు. అలాగే 1/10 2026 నాటికి 18 సంవత్సరాలు నిండిన వాళ్ళు ఫామ్ –6 , ప్రస్తుత ఓటర్ జాబితాలో ఏమైనా తల్లి తండ్రుల పేరు గాని భర్త పేరు గాని ఫోటో గాని సరిగా లేని యెడల ఫామ్ –8 మీ దగ్గరలో ఉన్న నెట్ సెంటర్లలో దరఖాస్తు చేసుకోవలసిందిగా తెలియజేశారు. అదేవిధంగా ఏమైనా సందేహాలు వచ్చిన యెడల మండలంలో గల హెల్ప్ డెస్ క్ చరవాణి నెంబర్ 9502541943 కు ఫోన్ చేసి వివరాలు మీ సందేహాలను నివృత్తి చేసుకోవచ్చుననీ తాహసిల్దార్ తెలిపారు.

## గాదెపాడులో నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ


- సర్పంచ్ భూక్య రంజిత్ కుమార్



**కారేపల్లి, జూలై 13, ప్రజా జ్యోతి:** సింగరేణి మండలం గాదెపాడు గ్రామపంచాయతీ పరిధిలోని ఎంపీ యూపీఎస్ స్కూల్లో సోమవారం నులి పురుగుల నివారణ టాబ్లెట్లు స్థానిక సర్పంచ్ భూక్యా రంజిత్ కుమార్, ఉప సర్పంచ్ ఉపేందర్ చేతుల మీదుగా విద్యార్థులకు వేశారు .ఈ సందర్భంగా సర్పంచ్ రంజిత్ కుమార్ మాట్లాడుతూ 18 సంవత్సరాల లోపు ప్రతి పిల్లవాడు ఈ టాబ్లెట్లను రెండు విడుతలలో వేసుకోవాలని, ఈ టాబ్లెట్లు వేసుకోవడం వల్ల కడుపులో నులిపురుగులు నశించి, రక్తహీనత లేకుండా, పిల్లలు ఆరోగ్యవంతంగా ఉంటారని, సక్రమంగా ఎదుగుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం ,ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, ఏఎన్ఎం, ఆశా వర్కర్, అంగన్వాడీ టీచర్, అంగన్వాడి వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి పనులు చేసినా...పని చేయలేదని యాప్ చెబుతుంది

- జిల్లా కలెక్టర్ కు దివ్యాంగుల గ్రూపు ఫిర్యాదు



**నేలకొండపల్లి, జులై 13 ప్రజా జ్యోతి:** ఉపాధి హామీ పథకం పనులు చేసినా... పనులు చేయలేదని యాప్ లో చూపిస్తుందని జిల్లా కలెక్టర్ కు దివ్యాంగులు గ్రూపు సభ్యులు ఫిర్యాదు చేశారు. సోమవారం గ్రీవెన్స్ లో జిల్లా కలెక్టర్ ను కలిసి వినతి పత్రం అందించారు. వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండలం లోని మోటాపురం గ్రామం కు చెందిన ఇస్లావత్ రామారావు అనే దివ్యాంగుడు కు చెందిన గ్రూపు గ్రామంలో వారం రోజుల పాటు ఎండలో కష్టపడి పని చేశారు. కానీ సాంకేతిక లోపమా...క్షేత్ర సహాయకుల నిర్లక్ష్యమా తెలియదు కానీ.. తాము పని చేయలేదని యాఫ్ చూపిస్తుంది. ఈ విషయం పై స్థానిక ఫీల్డ్ అసిస్టెంట్ ను, మండల అధికారులను పలుమార్లు అడిగినా ఫలితం లేకుండా పోయిందని సభ్యులు కలెక్టర్ ను కలిసి తమ గోడు వినిపించారు. అదే విధంగా ఉపాధి హామీ పథకం క్షేత్ర సహాయకులు తమ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని...అసభ్యంగా మాట్లాడుతున్నారని ఫిర్యాదు లో పేర్కొన్నారు. తమకు ఫిర్యాదు చేసినందుకు తమ ను భయపెడుతున్నారని ఫిర్యాదు లో పేర్కొన్నారు. తమకు న్యాయం చేయాలని కోరారు.

# గిన్నీస్ వరల్డ్ రికార్డ్‌ను సాధించిన యస్.బి.ఐ.టి. విద్యార్థి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

ప్రపంచ వ్యాప్తంగా ఘనతను సాధించిన వ్యక్తులు, విశేషాలను ప్రచురించే ప్రఖ్యాత పుస్తకం గిన్నీస్ వరల్డ్ రికార్డులో తమ కళాశాల ఈ.ఈ.ఈ., తృతీయ సంవత్సర విద్యార్థి గడ్డం భూపతి స్థానం సాధించినట్లు యస్.బి.ఐ.టి.కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు.గత నెల హైదరాబాదులో విషన్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ, జె.ఆర్. ఇంటర్నేషనల్ టైక్వాండో అకాడమీ సంయుక్తంగా 1,212 సభ్యులతో కూడిన అతి పెద్ద ప్రదర్శన లో భాగంగా ఈ ఘనతను సాధించినట్లు కళాశాల వైస్ ఛైర్మన్ కె. శ్రీచైతన్య తెలిపారు.సుమారు 40 నిమిషాల నిడివిగల కటాస్ ప్రదర్శనను కేవలం 20 నిమిషాలలోనే తమ విద్యార్థి భూపతి ప్రదర్శించి పూర్తి చేసినందుకు గాను ప్రముఖుల ప్రశంసలను అందుకున్నట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా జి. ధాత్రి తెలిపారు.భూపతి తండ్రి గడ్డం ఉపేందర్ కరాటే మాస్టర్ అని, పిల్లల భవిష్యత్తును తీర్చి దిద్దడంలో తల్లిదండ్రులు కీలక పాత్ర పోషిస్తారని కళాశాల ప్రిన్సిపాల్ డా జి. రాజ్‌కుమార్ అభిప్రాయపడ్డారు. పట్టుదలతో ప్రయత్నిస్తే ఏదైనా సాధ్యమేనని తమ విద్యార్థి భూపతి నిరూపించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఘనతను సాధించిన విద్యార్థి భూపతిని కళాశాల యాజమాన్యం అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాస రావు, డా ఎ.వి.వి. శివ ప్రసాద్, ఈ.ఈ.ఈ. విభాగఅధిపతి డా టి. చరణ్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నులిపురుగుల దినోత్సవం

- బోనకల్ కేజీబీవీ, మోటమర్రి పాఠశాలల్లో విద్యార్థులకు నిలుపురుగులు వేసిన అధికారులు



**బోనకల్,జూలై13(ప్రజా జ్యోతి ):** నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా సోమవారం బోనకల్ మండల పరిధిలోగల అన్ని అంగన్వాడి సెంటర్లు, ప్రైమరీ స్కూళ్లు, హైస్కూళ్ళు, ఇంటర్ కాలేజీ నందు పిల్లలకు ఆల్బెండజోల్ మాత్ర పంపిణీ చేయడం జరిగింది. ఇతర గ్రామాలలో సంబంధిత ఆరోగ్య సిబ్బంది మాత్రలు పంపిణీ చేయడం జరిగిందనీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్



వేముల స్రవంతి అన్నారు. మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాల నందు డాక్టర్ వేముల స్రవంతి విద్యార్థులకు ఆల్బెండా జోల్ టాబ్లెట్ ను అందజేశారు. అనంతరం జడ్.పి.హెచ్.ఎస్ మోటమర్రి పాఠశాల నందు మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య విద్యార్థులకు ఆల్బెండా జోల్ టాబ్లెట్లు అందజేశారు. వారు మాట్లాడుతూ... నులి పురుగులు అనేవి పేగుల నుంచి పోషకాలను గ్రహించి అభివృద్ధి చెందే పరాన్న జీవులని, వీటి ద్వారా శరీరంలో రక్తహీనత, పోషకాహార లోపం, ఆకలి లేకపోవడం, బలహీనత వివిధ రకాల ఇబ్బందులు తలెత్తుతాయన్నారు. ప్రధానంగా అపరిశుభ్రత వలన నులిపురుగులు వ్యాపిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సునీల్, ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు నారాయణ, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## స్వయం సహాయక సంఘాల మహిళలు స్వశక్తితో ఆర్థికంగా ఎదగాలి



**రఘునాథపాలెం ప్రజా జ్యోతి** పాపటపల్లి గ్రామ పంచాయతీ ఆఫీసు నందు. సోమవారం గ్రామంలో స్వయం సహా గ్రూపు నిర్వహిస్తు స్వయం సహాయక బృందం గ్రూప్ సభ్యులను రైతులను కలిసి వ్యవసాయ పరికరాలు మరియు హెస కంపనీ లో ఉండే నిత్య వసర సామాగ్రి ల గురించి తెలిచేయడం జరిగింది హెస కంపెనీ లో వంట సామాగ్రి లు హేసాతిలకు అందించడం హేస కంపెనీ లో వ్యవసాయానికి సంబంధించినవి నాణ్యమైన తక్కువ ధరలకే పట్టాలు,పంపులు, అన్ని రకాల పంట గింజలు మరియు చేతి యంత్రాలును అతి తక్కువ టైమ్ లోనే రైతులకు అందించగలరు. స్వయం సహాయక సంఘాల మహిళలు స్వశక్తితో రైతులు ఆర్థికంగా ఎదగాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న హేస కంపనీ కొత్తగూడెం పాల్వంచ మేనేజర్ శ్యామ్ ,ఫీల్డ్ ఆఫీసర్స్ పనికిరణ్ ,ఇనుప నరేష్, పావురాల ఎల్లేష్, హేసాతీ ఫీల్డ్ ఆఫీసర్ సైదాబీ,పాపటపల్లి గ్రూప్ లీడర్స్ ఎండీ. ఖజాబీ , అంజలి గ్రామ రైతులు పాల్గొనడం జరిగింది.



## ఉచిత న్యాయ సలహాలను సద్విని యోగం చేసుకోవాలి

- పారా లీగల్ వాలంటీర్ కొలిపాక నాగమణి.



**నేలకొండపల్లి, జూలై 13 ప్రజా జ్యోతి:** ఉచిత న్యాయ సలహాలను సద్వినియోగం చేసుకోవాలని పారా లీగల్ వాలంటీర్ కొలిపాక నాగమణి సూచించారు. మండలం లోని తిరుమలాపురం లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు పారా లీగల్ వాలంటీర్స్ మూడో రోజు సోమవారం గ్రామంలో ఉచిత న్యాయ సహాయం గురించి అవగాహన సదస్సు ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు... ప్రజల సౌకర్యార్థం ఎన్నో చట్టాలు ఉన్నాయని అన్నారు. వాటి గురించి వివరించేందుకు పారా లీగల్ వాలంటీర్ ఆద్వర్యంలో ఉచిత న్యాయ సలహా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజలు న్యాయ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. వారం రోజుల పాటు గ్రామంలో క్రేత స్థాయి పర్యటన 'చేయనున్నట్లు తెలిపారు. ప్రజలు ఎదుర్కుంటున్న సమస్యల గురించి తెలుసుకుని వారికి ఉచిత న్యాయ సలహాలు అందించేందుకు పారా లీగల్ వాలంటీర్స్ నిరంతరం అందుబాటులో ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పారా లీగల్ వాలంటీర్స్ కిషన్రావు, యం.నాగమణి, పి.సుశీల, నాగేంద్ర, పద్మావతి, కె. నాగమణి, కె.నాగేంద్ర, ఉదయ్, నాగలక్ష్మి, రుక్మిణీ తదితరులు పాల్గొన్నారు.

# 27న తెలంగాణ జర్నలిస్టుల ఛలో పార్లమెంట్

- **జంతర్ మంతర్ లో ఒకరోజు ధర్నా**




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**
ఖమ్మంకేంద్ర ప్రభుత్వం పరిష్కరించాల్సిన జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ, ఈ నెల 27వ తేదీన "తెలంగాణ జర్నలిస్టుల ఛలో పార్లమెంట్" కార్యక్రమం చేపడుతున్నట్లు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ప్రధాన కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్ లు తెలిపారు.పార్లమెంట్ వర్షాకాలసమావేశాలు ఈనెల 20వ తేదీ నుంచి ప్రారంభమవుతున్నందున దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న జర్నలిస్టుల డిమాండ్ల సాధనకై ఈ కార్యక్రమం చేపట్టాలని నిర్ణయించినట్లు, శనివారం మీడియాకు వెల్లడించారు.కేంద్ర ప్రభుత్వం పరిధిలో పరిష్కరించాల్సిన జర్నలిస్టుల రైల్వే రాయితీ పాస్ ల పునరుద్ధరణ,జర్నలిస్టుల రక్షణ చట్టం,రిటైర్డ్ జర్నలిస్టులకు జాతీయ పెన్షన్ పథకం, జాతీయ మీడియా కమీషన్ ఏర్పాటు తదితర డిమాండ్ల పై 27న ఢిల్లీలోని పార్లమెంట్ వద్ద (జంతర్ మంతర్ లో) ఒక రోజు ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. ధర్నా అనంతరం పలువురు కేంద్ర మంత్రులు, పార్లమెంట్ సభ్యులను కలిసి తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాలను ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఛలో పార్లమెంట్ కార్యక్రమంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి జర్నలిస్టులు, టీడబ్ల్యూజేఎఫ్ బాధ్యులు పాల్గొంటారని, అదేవిధంగా ఢిల్లీ, యూపీ తదితర రాష్ట్రాలకు చెందిన ఐఎఫ్ డబ్ల్యూజే నాయకులు కూడా ధర్నాలో పాల్గొంటారని తెలిపారు. దేశవ్యాప్తంగా జర్నలిస్టులకు రైలు ప్రయాణ చార్జీల్లో 50 శాతం రాయితీ కల్పిస్తూ దాదాపు పదిహేనేళ్ళ పాటు కొనసాగిన స్కీం ను కేంద్ర ప్రభుత్వం గత కోవిడ్ సందర్భంగా నిలిపివేసిందని, ఈ సదుపాయాన్ని తిరిగి పునరుద్ధరించలేదని, దీంతో జర్నలిస్టులు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. జర్నలిస్టుల రైల్వే రాయితీ పాసుల సదుపాయాన్ని పునరుద్ధరించాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా దేశవ్యాప్తంగా మీడియా రంగం విస్తరించిన సందర్భంగా ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా స్థానంలో "నేషనల్ మీడియా కమీషన్"నుఏర్పాటు చేయాలని కోరారు. రిటైర్డ్ జర్నలిస్టులకు కొన్ని రాష్ట్రాలలో ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు పెన్షన్ స్కీం అమలు చేస్తున్నప్పటికి జాతీయ స్థాయిలో పెన్షన్ స్కీం లేదని, దేశవ్యాప్తంగా ఒకే పెన్షన్ విధానం ఉండేలా "జాతీయ పెన్షన్ పథకం" అమలు చేయాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. అనేక రాష్ట్రాలలో జర్నలిస్టులపై జరుగుతున్న దాడులు,హత్యలు, అక్రమ కేసులను నిలువరించేందుకు పార్లమెంట్ లో "జర్నలిస్టుల రక్షణ చట్టం" తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియాకు పూర్తి స్థాయిలో చట్టబద్దత కల్పించాలని అన్నారు.ఈ డిమాండ్ల సాధనకై 27న జరిగే "ఛలో పార్లమెంట్" కార్యక్రమంలో జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# దళిత క్రైస్తవుల ఎస్సీ హోదా రద్దు రాజ్యాంగ విరుద్ధం

- **కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి నందిపాటి**
- **పేదలను విద్యకు దూరం చేయడమే పాలకుల లక్ష్యం**
- **కేవీపీఎస్ రాష్ట్ర నాయకులు బండి రమేష్**

**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి:** దళితులు క్రైస్తవ్యం స్వీకరిస్తే ఎస్సీ హోదా రద్దు చేయడం రాజ్యాంగ విరుద్ధమని కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి(కేవీపీఎస్) జిల్లా కార్యదర్శి నందిపాటి మనోహర్ అన్నారు.ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్ క్రాస్ రోడ్ వద్ద గల తమ్మినేని సుబ్బయ్య భవన్లో కేవీపీఎస్ పాలేరు డివిజన్ కమిటీ సమావేశం డివిజన్ అధ్యక్షులు పగిడికత్తులు నాగేశ్వరరావు అధ్యక్షతన సోమవారం నిర్వహించారు.ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ... దళితులు క్రైస్తవ మతాన్ని స్వీకరిస్తే రాజ్యాంగపరమైన హక్కులైన ఎస్సీ హోదా రద్దు అవుతుందని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చి దళితుల అస్తిత్వంపై దాడి చేసిందన్నారు.ఎస్సీ హోదా రద్దు చేయడమంటే దళితుల హక్కులు కాలరాయడమేనని మండిపడ్డారు.భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 14,15,16, 25 లను అభాసు పాలు చేయడమేనన్నారు.దళితులు ఏ మతంలోకి వెళ్లిన వారి రిజర్వేషన్ వారికే ఉంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కేవీపీఎస్ రాష్ట్ర నాయకులు బండి రమేష్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో 27 వేల ప్రభుత్వ పాఠశాలలను నాలుగు వేల పాఠశాలలుగా కుదించే ప్రయత్నం వెంటనే ఉపసంహరించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను పునరుద్ధరించి మౌలిక వసతులు కల్పిస్తే విద్యార్థులు,తల్లితండ్రులు ప్రైవేటు పాఠశాలల వైపు చూడరన్నారు.ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు.వర్షాకాలం సీజన్ ప్రారంభమవుతున్నందున సీజనల్ వ్యాధులు ప్రబలకుండా దళిత కాలనీలో,తండాల్లో బ్లీచింగ్ చల్లించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.దళిత వాడల్లో గ్రామ కమిటీలు ఏర్పాటు చేసి సమస్యలను ఎప్పటికప్పుడు సంఘం నాయకులకు,అధికారులకు తెలియజేసి పరిష్కారం చేసే విధంగా కృషి చేయాలని సూచించారు.అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో కేవీపీఎస్ పాలేరు డివిజన్ కార్యదర్శి కొమ్ము శ్రీనివాస్,డివిజన్ ఇంచార్జ్ పాపిట్ల సత్యనారాయణ,డివిజన్ ఉపాధ్యక్షుడు పగిడిపల్లి వెంకట్రావు,నాయకులు వెలుతురు పుల్లారావు,వెలుతురు రామనాథం,ఏపూరి వరకుమార్,కొత్త ఉపేందర్,మునిగంటి యాదగిరి,జువాజీ అచ్చయ్య, వెంకటనారాయణ,సునీల్,రాయల సుందరయ్య,పప్పుల చందర్,రాము,పగిడి కత్తుల నవీన్,అరేంపుల చంద్రపాల్,వేణు, సాయి,సాగర్,తుమాటి వంశీ,చంటి తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ డిగ్రీ కళాశాల గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలకు సమావేశం



**సత్తుపల్లి జూలై13(ప్రజా జ్యోతి)** పట్టణంలోని జలగం వెంగళరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రారంభించబడి నేటికీ 50 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా, సోమవారం కళాశాల ఆవరణలో తెలంగాణ రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ అధ్యక్షతన సమావేశం జరిగింది .ఈ సమావేశంలో గోల్డెన్ జూబ్లీ ఉత్సవాల ప్రారంభ సూచకంగా కళాశాల స్థాపనకు కృషిచేసిన పెద్దల చిత్రపటాలను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలను పటిష్టంగా జరుపుకోవాలని, అందరూ సహాయ సహకారాలు తో మంచిగా చేసుకోవాలని సూచించారు. అనంతరం ఉత్సవాల పెద్దల పటాలను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో పెద్దలు ఫోటోలను జలగం వెంగళరావు ,ఉడతనేని సత్యం ,జలగం కొండలరావు,చిట్లూరి బసవయ్య ,మలిరెడ్డి సూర్యనారాయణ రెడ్డి,కళ్లేపల్లి సీతారామరాజు, ఉయ్యూరు ఆదినారాయణ ,ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ యన్ గోపి, ఉడతనేని అప్పారావు, రమణ, గండ్ర సోమిరెడ్డి, దొడ్డా కృష్ణయ్య మలిరెడ్డి మురళీ రెడ్డి, నరసింహా రెడ్డి,చల్లగుండ్ల అప్పారావు, అధ్యాపకులు పూర్ణచందర్ రావు, స్టాఫ్ మరియు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ ఇటీవల ప్రారంభించ బడిన ఇండోర్ ఆడిటోరియం కు గోల్డెన్ జూబ్లీ ఆడిటోరియం గా నామ కరణం చేయడం చేసినారు. ఈ కళాశాలలో చదివిన పూర్వ విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేయించుకొని అక్టోబరు 2026లో జరుగబోయే గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలను విజయవంతం చేయాలి అని కోరారు.

# పేకాట స్థావరంపై మధుర రూరల్ పోలీసుల దాడి ఏడుగురు అరెస్ట్

**మధిర ప్రజా జ్యోతి** మండల పరిధిలో ఖమ్మంపాడు గ్రామంలో గల రైతు వేదిక దగ్గర, పేకాట ఆడుతున్నారని. విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్ హెచ్ ఓ ఆదేశాలపై పోలీసు సిబ్బంది దాడి నిర్వహించగా, ఏడుగురు వ్యక్తులు అక్రమంగా పేకాట ఆడుతూ పట్టుబడ్డారు. పాల్గొన్న నిందితుల వద్ద నుండి ₹900 నగదు, 52 పేకముక్కలు, 4 ద్విచక్ర వాహనాలు మరియు 4 మొబైల్ ఫోన్లను ,2 ఆటోలను చట్టపరంగా స్వాధీనం చేసుకున్నారు.నిందితులపై సంబంధిత చట్టాల ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగుతోంది.ఈ సందర్భంగా మధిర రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ, పేకాట వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, ఇటువంటి కార్యకలాపాల గురించి సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు.

# సింగరేణి సిఎంఓఎఐ రిలే నిరాహార దీక్షల విజయవంతం

- **ప్రభుత్వ సానుకూల హామీతో ముగింపు**



**సత్తుపల్లి జూలై13(ప్రజా జ్యోతి)** సింగరేణి కాలరీస్ మైన్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఇండియా (సియంఓఎఐ) సత్తుపల్లి శాఖ ఆధ్వర్యంలో గత కొన్ని రోజులుగా అత్యంత శాంతియుతంగా, పట్టుదలగా కొనసాగిన రిలే నిరాహార దీక్షలు సోమవారం రోజు విజయవంతంగా ముగిశాయి. అధికారుల న్యాయపరమైన డిమాండ్ల సాధనకై చేపట్టిన ఈ నిరసన కార్యక్రమంపై రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది.ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఈ సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ కనబరిచారు. అధికారుల డిమాండ్లను పరిష్కరిస్తామని, సింగరేణి సంస్థ అభివృద్ధిలో అధికారుల పాత్ర కీలకమని పేర్కొంటూ ప్రభుత్వం తరఫున వారు అందించిన సానుకూల హామీ పట్ల సిఎంఓఎఐ సత్తుపల్లి కమిటీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసింది. ప్రభుత్వ పెద్దల చొరవతో ఈ దీక్షలను విజయవంతంగా ముగించడం జరిగింది.ఈ సందర్భంగా మద్దతు తెలిపిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు.మా నిరసన దీక్షకు ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా మద్దతు తెలిపి, సంఘీభావం ప్రకటించి విజయవంతం చేసిన వివిధ సంఘాలకు, అసోసియేషన్లకు మరియు అనుబంధ సంస్థలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాము అని అన్నారు.మాకు అండగా నిలిచిన ఏఐటియుసి యూనియన్, ఐయన్టీయూసీ యూనియన్,బిఎంఎస్ యూనియన్, హెచ్ ఎం ఎస్ యూనియన్,సిఐటియు యూనియన్, ఎస్సీ అండ్ ఎస్టీ అసోసియేషన్, బిసి మరియు ఓబిసి వెల్ఫేర్ అసోసియేషన్, డ్రైవర్స్ అసోసియేషన్ లు నిరంతర సేవలందిస్తూ మద్దతుగా నిలిచిన సేవా సభ్యులకు,మీడియాకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.మా డిమాండ్లను, నిరసన రూపాలను నిరంతరం ప్రజల ముందుకు, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషించిన ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా (ప్రెస్ & మీడియా) మిత్రులందరికీ సిఎండిఓఎఐ సత్తుపల్లి శాఖ ప్రత్యేకంగా కృతజ్ఞతలు అర్పిస్తోంది అని భవిష్యత్తులో కూడా సింగరేణి సంస్థ ప్రగతికి, అధికారుల సంక్షేమానికి అందరి సహకారం ఇలాగే కొనసాగాలని ఆకాంక్షిస్తున్నాము అని అన్నారు.

# ఇంటింటి సర్వేను గాలికొదిలేసిన బీఎల్ఓలు

- **ఓ చోట కూర్చుని మమ అనిపిస్తున్న వైనం!**

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** నియోజకవర్గాల్లో ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ కార్యక్రమం గందరగోళంగా మారుతోంది. కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు) ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్ల వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించాల్సి ఉండగా,క్షేత్రస్థాయిలో ఆ పరిస్థితి కొన్నిచోట్ల లేదు.ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసినా,ఎస్ఐఆర్ ఎన్యూమరేషన్ ఫారాలు చేతికిచ్చినా..చాలామంది బీఎల్ఓలు ఇళ్లకు రావడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ఒకే చోట కూర్చునితూతూమంత్రంగా.. కొందరు అధికారులు వార్డులు,గ్రామాల్లో ఇంటింటికి తిరగకుండా, ఎక్కడో ఒకచోట కూర్చుని ప్రజలందరినీ తమ వద్దకే రావాలంటూ హుకుం జారీ చేస్తున్నారు. నిరక్షరాస్యులు,అవగాహన లేని సామాన్య ప్రజలు తాము ఎక్కడికి వెళ్లాలి. ఫారాలు ఎలా పూర్తి చేయాలి.ఎవరిని సంప్రదించాలో తెలియక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బీఎల్ఓలు తమ విధులను నిర్లక్ష్యం చేస్తూ, ఒకే చోట కూర్చుని అందరినీ రప్పించుకొని రాసుకుంటూ మమ అనిపిస్తున్నారు. ప్రజల ప్రశ్న.. అధికారుల నిర్లక్ష్యం!"బీఎల్ఓలు ఇంటికి వస్తారా రారా? అసలు మేము వారి దగ్గరకు వెళ్లాలా? వాళ్లే మా ఇంటికి రావాలా?" అని సామాన్య ఓటర్లు అయోమయానికి గురవుతున్నారు. నిబంధనల ప్రకారం అధికారులే ప్రతి ఇంటి తలుపు తట్టి వివరాలు సేకరించాల్సి ఉంది.కానీ,క్షేత్రస్థాయిలో ఈ నియమం పూర్తిగా తుంగలో తొక్కినట్లు స్పష్టమవుతోంది.ఉన్నతాధికారులు స్పందించాలి తెలిసి తెలియని వాళ్లను,వృద్ధులను ఇబ్బందులకు గురిచేస్తూ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న ఇలాంటి బీఎల్ఓలపై జిల్లా ఎన్నికల అధికారులు,ఉన్నతాధికారులు తక్షణమే స్పందించాలి. ప్రతి బీఎల్ఓ తప్పనిసరిగా ఇంటింటికి వెళ్లి ఎన్యూమరేషన్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేలా కఠిన ఆదేశాలు జారీ చేయాలని,ప్రజలకు జవాబుదారీగా ఉండేలా చూడాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# కిష్టారం ఓసి కార్మికుల పరిష్కారమే ధ్యేయం

- ఐఎన్‌టీయూసీ వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు




**సత్తుపల్లి జూలై13(ప్రజా జ్యోతి)** సింగరేణి కిష్టారం ఓసీలో పనిచేస్తున్న కార్మికులకు అనేక సమస్యలతో బాధపడుతూ ఉండటంతో, ఐఎన్‌టీయూసీ వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు సోమవారం వారిని కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్మికులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను ఓపికగా విన్న ఆయన, వాటిపై సానుకూలంగా స్పందిస్తూ, యాజమాన్యంతో చర్చించి వీలైనంత త్వరగా పరిష్కారం చూపేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్, మినిమమ్ వేజెస్ చైర్మన్ జనక్ ప్రసాద్ కృషి ఫలితంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , బొగ్గు శాఖ మంత్రి భట్టి విక్రమార్క గారు, కేంద్ర బొగ్గు శాఖ మంత్రి కిషన్ రెడ్డి తో జరిపిన చర్చల అనంతరం తాడిచెర్ల–2 బొగ్గు బ్లాక్‌ను సింగరేణి సంస్థకు కేటాయించడం జరిగిందని తెలిపారు. అలాగే సత్తుపల్లి బ్లాక్–3ను కూడా సంబంధిత మంత్రులతో చర్చించి సింగరేణి సంస్థకే కేటాయించేలా, చర్యలు తీసుకుంటామని జనక్ ప్రసాద్ కార్మికులకు హామీ అదేవిధంగా, మెడికల్ బోర్డు నిర్వహణ అంశంపై యాజమాన్యంతో చర్చలు జరిపి అతి త్వరలో నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. మారుపేర్లకు సంబంధించిన సమస్యపై కూడా యాజమాన్యంతో చర్చించి పరిష్కార దిశగా చర్యలు కొనసాగుతున్నాయని కార్మికులకు వివరించారు.జనక్ ప్రసాద్ నాయకత్వంలో ఐఎన్‌టీయూసీ ఎల్లప్పుడూ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ముందుండి పోరాడుతుందని, కార్మికుల హక్కులు, సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తూనే ఉంటుందని,కోటేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సెక్రటరీ మురళీకృష్ణ, బ్రాంచ్ చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ షాట్రాక్ బాబు ,బ్రాంచ్ ఆర్గనైజేషన్ సెక్రెటరీ నజీర్, అసిస్టెంట్ ఫిట్ సెక్రెటరీ కోటేశ్వరరావు,వెంకటేశ్వర్లు ఇక్బాల్,ఐ ఎన్ టి సి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల సంపూర్ణ ఆరోగ్యమే దేశ అభివృద్ధికి పునాది

- మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత



**మధిర ప్రజా జ్యోతి** పిల్లల సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం కార్యక్రమంలో భాగంగా మధిర పట్టణంలోని టీవీఎం స్కూల్,ఇల్లందులపాడులో సోమవారం ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మధిర మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని సుజాత,వైద్య సిబ్బందితో కలిసి విద్యార్థులకు నులిపురుగుల నివారణ మందులను (ఆల్బెండజోల్) స్వయంగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ సామినేని సుజాత మాట్లాడుతూ,పిల్లల ఎదుగుదలకు,వారి శారీరక,మానసిక వికాసానికి నులిపురుగుల నివారణ ఎంతో అవసరమని అన్నారు.పాఠశాల స్థాయిలో పిల్లలు తరచుగా ఎదుర్కొనే రక్తహీనత వంటి సమస్యలను అరికట్టేందుకు ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు.మందు వేసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను,పరిశుభ్రత ఆవశ్యకతను విద్యార్థులకు ఆమె వివరించారు.కలుషితమైన ఆహారం,నీరు మరియు అపరిశుభ్రమైన అలవాట్ల వల్ల పిల్లల కడుపులో నులిపురుగులు చేరి,వారిలో ఎదుగుదల లోపాలు,అలసట మరియు రక్తహీనతకు దారితీస్తాయని,తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు అప్రమత్తంగా ఉండి పిల్లల ఆరోగ్య అంశాలపై దృష్టి పెట్టాలని ఆమె సూచించారు.ఈ కార్యక్రమంలో దెందుకూరు పిహెచ్సి వైద్యులు డాక్టర్ పృథ్వి నాయక్,ఆరోగ్య శాఖ సిబ్బంది,ఉపాధ్యాయులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు సామినేని రామనాథం, సూర్యదేవర కోటేశ్వరరావు,కౌన్సిలర్ నకిరికంటి రాజేశ్వరి,చిన్నారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

- విద్యార్థుల సంఖ్య పెంపుపై ఉపాధ్యాయులతో ఏదులాపురం చైర్‌పర్సన్ మున్సిపల్ చైర్మన్, కమిషనర్ సమీక్ష



**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంచడంతో పాటు, నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రతి ఒక్కరూ సమష్టిగా కృషి చేయాలని ఏదులాపురం మున్సిపల్ చైర్‌పర్సన్ పోకబత్తని అనిత, కమిషనర్ ఆళ్ల శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో సోమవారం చిన్న తండా ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో పాఠశాలల ప్రస్తుత పరిస్థితి, విద్యార్థుల నమోదు, మౌలిక వసతులు, బోధన ప్రమాణాలపై విస్తృతంగా చర్చించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగు పడుతున్న నేపథ్యంలో తల్లిదండ్రుల్లో అవగాహన కల్పించి ఎక్కువ మంది విద్యార్థులను ప్రభుత్వ బడుల్లో చేర్పించేలా కృషి చేయాలని సూచించారు.ఇంటింటి ప్రచారం నిర్వహించి ప్రభుత్వ పాఠశాలల్లో అందుతున్న ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు, మధ్యాహ్న భోజనం, నైపుణ్యాధారిత బోధన, డిజిటల్ విద్య వంటి సౌకర్యాలను ప్రజలకు వివరించాలని ఉపాధ్యాయులను కోరారు. విద్యార్థుల హాజరు శాతం పెంచడం, పాఠశాలల పరిశుభ్రత, పచ్చదనం, తాగునీరు, మరుగుదొడ్లు, తరగతి గదుల నిర్వహణ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. విద్యార్థుల్లో చదువుపై ఆసక్తి పెంపొందించే వినూత్న కార్యక్రమాలను చేపట్టాలని, ప్రతి ఉపాధ్యాయుడు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు బానోత్ భాస్కర్, బుర్ర మహేష్, బానోత్ నాగేంద్రప్రసాద్, బానోత్ దివ్య, కడవ నవీన్, హెచ్‌ఎం రామచంద్రు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వ్యక్తిగత పరిశుభ్రతతో వ్యాధులు దూరం రెహానా కమల్

- చిన్నారులకు ఆల్బెండజోల్ మాత్రం చాలా ఉపయోగం



**సత్తుపల్లి జూలై13(ప్రజా జ్యోతి)**వ్యక్తిగత పరిశుభ్రతతో వ్యాధులు దూరం అవుతాయని,మున్సిపల్ చైర్ పర్సన్ రెహానా కమల్ అన్నారు. సోమవారం నులి పురుగుల దినోత్సవం సందర్భంగా గంగారం పీహెచ్సీ వైద్యులు డాక్టర్ అవినాష్ ఆధ్వర్యంలో పట్టణంలోని,ఎన్టీఆర్ కాలనీలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నులి పురుగుల నివారణకు పాఠశాలలో కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా ఆమె హాజరయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు వేసి నులి పురుగుల దినోత్సవం ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ,ఈ మాత్రల వల్ల పిల్లలకు ఆరోగ్యం,ఎదుగుదల, చదువుపై ప్రతికూల ప్రభావం చూపుతాయని, నులిపురుగులు బాడీలో ఉంటే రక్తహీనత, పోషకాహార లోపం, బలహీనత,ఎదుగుదల మందగించడం వంటి సమస్యలు వస్తాయని,ఈ మాత్రలను మొదటి సంవత్సరం నుంచి 19 సంవత్సరాలు వయసు గల పిల్లలు వేసుకోవచ్చని, దీని ద్వారా మంచే జరుగుతుంది అని, సైడ్ ఎఫెక్ట్ ఏమీ ఉండవని, ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తే రోగాలు దరి చేరవని పిల్లలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం హెచ్ ఓ ప్రదీప్, సూపర్వైజర్లు రామారావు, శారా రాణి, హెల్త్ అసిస్టెంట్ దాసరి శ్రీనివాసరావు, హెచ్ సీ ఓ దుర్గారావు, పాఠశాల ఉపాధ్యాయులు,పిల్లలు7 వ వార్డ్ కౌన్సిలర్ నజీమా షరీఫ్ లు ఉన్నారు.

## విద్యార్థులకు నులిపురుగుల నివారణ మందుల పంపిణీ



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** జాతీయ నులిపురుగు నివారణ దినోత్సవం సందర్భంగా సోమవారం నాడు మండల వ్యాప్తంగా 1 నుంచి 19 సవంత్సరాల వయస్సు గల బాల, బాలికలకు ఆల్ బెండ జొల్ మాత్రలు పంపిణీ చేయడం జరిగింది. ఈ మాత్రలు అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేట్ స్కూళ్ళలో కాలేజీలలో మొత్తం 7303 గాను 7087 మందికి 97 శాతం మందికి మాత్రలు పంపిణీ చేయడం జరిగిందని. బంజర ప్రాథమిక పాఠశాలలో పిల్లలకు సర్పంచ్ వేమిరెడ్డి అన్నపూర్ణ,వైద్యాధికారి డాక్టర్ ప్రశాంత్,అశ్విని,ప్రారంభించారు.వైద్యాధికారి ప్రశాంత్ మాట్లాడుతూ నులి పురుగుల సమస్య వల్ల పిల్లలో రక్తహీనత, పోషకాహార లోపం, ఎదుగుదల సమస్యలు వస్తాయని,అందువల్ల సూచించిన వయస్సు వారందరు ఆల్ బెండ జొల్ మాత్రలు తీసుకోవాలని తెలిపారు. ఈ రోజు ఏదైనా కారణంచేత మాత్రలు తీసుకొని వారికి 20 తేదీన మరలా వేయడం జరుగుతుందని తెలిపారు. మండల కేంద్రంలోని ఎస్ జె కేయం జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ నాగిరెడ్డి సౌజన్య విద్యార్థులకు ఆల్ బెండ్ జోల్ మాత్రలను వేశారు .ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ కాంతమ్మ, పీహెచ్ఎన్ పద్మావతి, హెచ్ ఈ ఓ భాస్కరరావు, సూపర్ వైజర్లు లంకా కొండయ్య, లతాశ్రీ, హెల్త్ అసిస్టెంట్లు, ఎం ఎల్ హెచ్ పిలు, ఏఎన్ఎం లు హెచ్ .ఎమ్ రత్నశ్రీ ,అంగన్వాడీ టీచర్ నూర్జహాన్, మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిరుద్యోగ మహాధర్నాను జయప్రదం చేయండి

- డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బొడ్డు మధు



**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :**నిరుద్యోగ మహాధర్నాను జయప్రదం చేయాలని భారత ప్రజాతంత్ర యువజన సమైక్య (డీవైఎఫ్ఐ) ఖమ్మం జిల్లా కార్యదర్శి బొడ్డు మధు అన్నారు.మండలంలోని పొన్నెకల్ గ్రామంలో సోమవారం డీవైఎఫ్ఐ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా బొడ్డు మధు మాట్లాడుతూ...ఎన్నికల సందర్భంగా అధికారంలోకొస్తే రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీనిచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నేటి వరకు కనీసం 20 వేల ఉద్యోగాలు భర్తీ చేయలేదని విమర్శించారు.నిరుద్యోగ సమస్యతో రాష్ట్రం అతలాకుతలం అవుతుంటే మూసీ నది ప్రక్షాళన,హైడ్రా,పుట్ బాల్ అంటూ ముఖ్యమంత్రి కాలయాపన చేస్తున్నాడని విమర్శించారు.నిరుద్యోగ సమస్య పరిష్కరించాలని కోరుతూ సీపీఎం, డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఈ నెల 15న ఇందిరా పార్కు వద్ద నిర్వహించే నిరుద్యోగ మహాధర్నాను జయప్రదం చేయాలని యువతకు పిలుపునిచ్చారు.ఈ మహాధర్నాకు జిల్లా వ్యాప్తంగా ఉన్న యువత,నిరుద్యోగులు పార్టీలకు,సంఘాలకు పార్టీలకు భారీ సంఖ్యలో హాజరై ప్రభుత్వంపై తిరుగుబాటు చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు వేల్పుల ప్రవీణ్,సీనియర్ నాయకులు కత్రం ఉపేందర్,డీవైఎఫ్ఐ నాయకులు పాషా,సాగర్, నరేష్,కిరణ్,రాము, శ్రీను,వెంకట్,కిషోర్,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.